ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
మంగళవారం 11, ఆగస్టు 2026 www.prajajyothinews.com పేజీలు :10

## తాటి చెట్టుపై నుంచి జారిపడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు ?



ఎండపల్లి, ఆగస్టు 10, ప్రజా జ్యోతి, తాటి చెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా ప్రమాదవశాత్తు జారిపడి గీత కార్మికుడు తీవ్రంగా గాయపడిన ఘటన ఎం డపల్లి మండలం గుల్లకోట గ్రామంలో సోమవారం చోటుచేసు కుంది. గ్రావ నానికి చెందిన బొంగోని సత్తయ్య(48) రోజువారీ పనుల్లో భాగంగా తాటి చెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి కింద పడిపోయాడు. దీంతో తీవ్ర గా యాలయ్యాయి. ప్రమాదాన్ని గమనిం చిన స్థానికులు వెంటనే సత్తయ్యను హుటాహుటిన జగిత్యాలలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో



## మహిళలను కోటీశ్వరులను చేయడమే..

# సీఎం సంకల్పం

- ఇళ్లులేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు
- కొనరావుపేట మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కొనరావుపేట, ఆగస్టు.10(ప్రజాజ్యోతి) మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా మార్చడమే సిఎం రేవంత్‌రెడ్డి, లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం కోనరావుపేట మండలం గొల్లపల్లి గ్రామంలో మహిళా సమైక్య భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు..నిమ్మపల్లి ప్రాజెక్టు, వట్టిమల్ల గ్రామంలోనీ మూలవగు పరిశీలించిన విప్‌వట్టిమల్ల గ్రామంలోనీ మూలవగు ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు తెగిపోయిన రహదారినీ పరిశీలించారు.. అనంతరం నిమ్మపల్లి ప్రాజెక్టు వద్ద గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పారు. మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు అందించి



## మిడ్ మ్యానేర్ బ్యాక్ వాటర్ కి వచ్చే పర్యాటకుల భద్రతకు చర్యలు

- పర్యాటకులు పోలీస్ వారి సూచనలు, హెచ్చరికలు తప్పనిసరిగా పాటించాలి
- మిడ్ మ్యానేర్ బ్యాక్ వాటర్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 10 (ప్రజా జ్యోతి) తంగళ్లపల్లి మండలం గోపాలరావుపల్లి గ్రామ శివారులోని మిడ్ మ్యానేర్ బ్యాక్ వాటర్ ప్రాంతాన్ని ఈరోజు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పోలీసు అధికారులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా బ్యాక్ వాటర్ ప్రాంతంలో పర్యాటకుల భద్రత కోసం చేపడుతున్న చర్యలను పరిశీలించారు. పర్యాటకుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బ్యాక్ వాటర్ పరిసరాల్లోని ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, పర్యాటకులు ఆయా ప్రాంతాలకు వెళ్లకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు, కుటుంబాలతో వచ్చే పర్యాటకుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. పర్యాటకులు పోలీసుల సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని, నీటి ప్రాంతాలకు దూరంగా ఉండాలని, ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని,

## వృద్ధురాలి మెడలో పుస్తెలతాడు ఎత్తుకెళ్లిన దొంగలు..

దర్యాప్తు చేస్తున్న మంథని సీఐ బుద్దే. స్వామి ఎస్సై రవికుమార్..



ముత్తారం ఆగస్టు,10 (ప్రజా జ్యోతి) మండలంలోని లక్కారం గ్రామంలో వృద్ధురాలి మెడలో నుంచి గుర్తుతెలియని వ్యక్తులు పుస్తెలతాడు చోరీ చేసిన ఘటన చోటుచేసుకుంది. లక్కారం గ్రామానికి చెందిన బర్ల లక్ష్మి(80) ఆరు బయట నిద్రిస్తున్న సమయంలో వృద్ధురాలు మెడలో నుండి దొంగలు పుస్తెలతాడు అపహరించిన సంఘటన స్టోర్ చేసుకుంది.



## ఆస్తి కోసం వేధింపులు.. మహిళ ఆత్మహత్య!

- వ్యవసాయ బావిలో లభ్యమైన మృతదేహం.. భర్త, సోదరిపై కేసు

## దేశభక్తి చాటుదాం.. జెండా ఎగురవేద్దాం



సుల్తానాబాద్, ఆగస్టు 10:( ప్రజా జ్యోతి) హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ జాతీయ, రాష్ట్ర శాఖల పిలుపు మేరకు సుల్తానాబాద్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి భారతీయుడిలో దేశభక్తి, జాతీయతా భావాన్ని మరింత బలోపేతం చేయడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లక్ష్యమన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ సమైక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని చాటాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ జాతీయ జెండాకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, మిట్టపల్లి ప్రవీణ్‌కుమార్, హర్ ఘర్ తిరంగా జిల్లా కో-కన్వీనర్ ఉషణ అన్వేష్, కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్‌కుమార్, లంక శంకర్, కొమ్మిడి రాజేందర్‌రెడ్డి, మెండే శంకరయ్య, బండారి లత, మల్కా భాగ్యలక్ష్మి, దాసరి వెంకటేష్, పెరక రమేష్, దొంగల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిడ్ మ్యానేర్ బ్యాక్ వాటర్ కి వచ్చే పర్యాటకుల భద్రతకు చర్యలు

- పర్యాటకులు పోలీస్ వారి సూచనలు, హెచ్చరికలు తప్పనిసరిగా పాటించాలి
- మిడ్ మ్యానేర్ బ్యాక్ వాటర్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 10 (ప్రజా జ్యోతి) తంగళ్లపల్లి మండలం గోపాలరావుపల్లి గ్రామ శివారులోని మిడ్ మ్యానేర్ బ్యాక్ వాటర్ ప్రాంతాన్ని ఈరోజు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పోలీసు అధికారులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా బ్యాక్ వాటర్ ప్రాంతంలో పర్యాటకుల భద్రత కోసం చేపడుతున్న చర్యలను పరిశీలించారు. పర్యాటకుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బ్యాక్ వాటర్ పరిసరాల్లోని ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, పర్యాటకులు ఆయా ప్రాంతాలకు వెళ్లకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు, కుటుంబాలతో వచ్చే పర్యాటకుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. పర్యాటకులు పోలీసుల సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని, నీటి ప్రాంతాలకు దూరంగా ఉండాలని, ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, సరదా విషాధంగా మారకుండా చూసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సిబ్బంది ఉన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే సీఎం సంకల్పం

- ఇల్లులేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు
- కొనరావుపేట మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





కొనరావుపేట, ఆగస్టు.10(ప్రజాజ్యోతి) మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా మార్చడమే సిఎం రేవంత్‌రెడ్డి, లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం కోనరావుపేట మండలం గొల్లపల్లి గ్రామంలో మహిళా సమైక్య భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.. నిమ్మపల్లి ప్రాజెక్టు, వట్టిమల్ల గ్రామంలోనీ మూలవగు పరిశీలించిన విప్‌వట్టిమల్ల గ్రామంలోనీ మూలవగు ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు తెగిపోయిన రహదారినీ పరిశీలించారు.. అనంతరం నిమ్మపల్లి ప్రాజెక్టు వద్ద గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పారు. మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు అందించి ఆర్థిక స్వావలంబనకు బాటలు వేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి,దేనని గుర్తుచేశారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా సంఘాల కోసం సుమారు రూ. 60 వేల కోట్లు కేటాయించిందని తెలిపారు. ఇప్పటికే మూడు విడతల్లో వడ్డీ రీయింబర్స్‌మెంట్ చెల్లించామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 42 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని చెప్పారు. సిరిసిల్లలో తయారైన చేనేత చీరలను రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 8 వేల మహిళా సంఘాలకు పక్కా భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వేములవాడ నియోజకవర్గంలో పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచడం, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్‌కార్డుల జారీ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని ఆది శ్రీనివాస్, తెలిపారు. ఇళ్లు లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సహాయం అందిస్తున్నామని చెప్పారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాలు కూడా పరిశీలించి అమలు చేస్తున్నాయని తెలిపారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో తెలంగాణ తరహా పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను ఎక్కడా నిలిపివేయకుండా కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని రూ. 250 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని ఆది శ్రీనివాస్ తెలిపారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కోనరావుపేట మండలంలో త్వరలో వంతెనల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని చెప్పారు. పెంటి వాగు, మూలవాగుపై బ్రిడ్జిల నిర్మాణానికి ఇప్పటికే నిధులు మంజూ-రయ్యాయని, త్వరలో పనులు చేపడతామని తెలిపారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అధికార పార్టీ సర్పంచులు లేని గ్రామాలకు సైతం అభివృద్ధి నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. త్వరలో గొల్లపల్లికి వాటర్ ప్లాంట్ మంజూరు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం, సర్పంచ్ ఆమని శ్రీకాంత్, ఉపసర్పంచ్ గణేష్, ప్యాక్స్ చైర్మన్ బండ నరసయ్య, ఎ ఎం సి వైస్ చైర్మన్,డైరెక్టర్లు ,సర్పంచులు, ఉపసర్పంచ్లు, నాయకులు, కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

# ఒమన్-మస్కట్ లో మృతి చెందిన మృతదేహం

### తెలంగాణబిగల్ఫ్బికార్మికులబిసంక్షేమబిసమితి అండతో స్వదేశానికి తరలింపు



గంభీరావుపేట ఆగస్టు 10 (ప్రజా జ్యోతి); రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావు పేట మండలం, నర్మాల గ్రామా వాసి గరిగంటి శ్రీహరి (45) గత 10 సంవత్సరాలుగా ఒమన్‌లోని ఒక ప్రైవేట్ కంపెనీలో కన్స్ట్రక్షన్ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్నాడు కంపెనీ సరైన సమయంలో జీతాలు చెల్లించకపోవడం, జీతాల విషయంలో ఇబ్బందులు ఎదురవడంతో అత్యవసర సెలవుపై స్వదేశానికి వెళ్లారు. సెలవు ముగించుకొని మూడు నెలల అనంతరం తిరిగి మస్కట్ వచ్చిన శ్రీహరి, గతంలో పనిచేసిన కంపెనీకి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా (చట్టవిరుద్ధంగా) మరో కంపెనీలో పని చేయడం ప్రారంభించారు. ఒమన్‌లో స్థానికంగా దీనిని "కల్లివెల్లి" అని అంటారు. స్పాన్సర్‌కు తెలియకుండా మరో కంపెనీలో పనిచేయడం ఒమన్ కార్మిక చట్టాల ప్రకారం నిబంధనలకు విరుద్ధం. శ్రీహరి మరో కంపెనీలో విధులు నిర్వహిస్తూ ఉండగా తేదీ 29/07/2026 బుధవారం ఒక్కసారిగా తీవ్రంగా చెమటలు రావడంతో అస్వస్థకు గురయ్యారు వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించగా, వైద్యులు గుండెపోటుతో మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ విషయాన్ని తోటి కార్మికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. చట్ట విరుద్ధంగా మరో కంపెనీలో పనిచేసిన శ్రీహరి మృతదేహాన్ని స్వదేశానికి పంపడానికి ప్రభుత్వ అధికారులు, అలాగే గతంలో పనిచేసిన మొదటి కంపెనీ స్పాన్సర్ కూడా మృతదేహం తరలింపు బాధ్యత తీసుకోవడంలో వెనుకంజ వేశారు. ఈ విషయాన్ని శ్రీహరి కుటుంబ సభ్యులు తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి-మస్కట్ కోఆర్డినేటర్ గోగు దేవరాజు కు తెలియపరిచారు. దేవరాజు వెంటనే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలాజీ శ్రీనివా స్ కు సమాచారం అందించి ఇద్దరూ భారత రాయబార కార్యాల యం, సంబంధిత అధికారులు మరియు శ్రీహరి గతంలో పనిచేసిన మొదటి స్పాన్సర్‌తో సంప్రదిం పులు జరిపారు. వారి విజ్ఞప్తికి స్పందించిన సంబంధిత అధికారులు అవసరమైన పత్రాలు సిద్ధం చేయడంలో సహకరించడంతో, శ్రీహరి మృతదేహాన్ని అతి తక్కువ సమయంలో స్వదేశానికి తరలించడం జరిగిందిని పాలజీ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా పాలాజీ శ్రీనివాసు, గోగు దేవరాజు, మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు అండగా నిలవడమే లక్ష్యం. మానవతా దృక్పథంతో ప్రతి కుటుంబానికి సాధ్యమైనంత సహాయం అందించేందుకు టీజీ డబ్ల్యూ డబ్ల్యూ సి ఎల్లప్పుడూ ముందుంటుంది అని అన్నారు. ఈ సందర్భంగా ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వానికి అలాగే చట్టపంమైన ఇబ్బందులను అధిగమించి, శ్రీహరి మృతదేహాన్ని త్వరితగతిన స్వదేశానికి తీసుకురావడానికి కృషి చేసిన మస్కట్ కోఆర్డినేటర్ గోగు దేవరాజు గారు, రాష్ట్రప్రధాన కార్యదర్శి పాలాజీ శ్రీనివాస్, ఓమన్ శాఖ అధ్యక్షులు జావుడల సత్తన్న ను శ్రీహరి కుటుంబ సభ్యులు మరియు గ్రామ స్తులు టీజీ డబ్ల్యూ డబ్ల్యూ సి సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మోడీ అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నాడు

**-కాంగ్రెస్ అమలు కానీ హామీలను ఇచ్చి. ఆర్థిక పరిస్థితి బాగోలేదని సన్నాయి నొక్కులు నొక్కుడేంది.**

**-సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం విమర్శ.**



**కాల్వశ్రీరాంపూర్ ఆగస్టు(10 ప్రజాజ్యోతి)**ప్రధానమంత్రి మోడీ అంబేద్కర్ రాజ్యాంగం బద్దంగా ఎన్నికై. ఆయన రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నాడని. సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం విమర్శించారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో .ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని సోమవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మోడీ అధికారంలోకి వచ్చి నా తర్వాత. శిశు బ్యాంకులో ఉన్న డబ్బును ప్రతి ఒక్కరికి 15 లక్షల చొప్పున బ్యాంకుల్లో వేస్తామని హామీ ఇచ్చి మోసం చేశాడన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అన్నది పెద్ద బూటకమన్నారు. మనువాద మతోన్మాద ఆర్ఎస్ఎస్ ఆదేశాలతో నడుస్తున్న బిజెపి పార్టీ పాలనలో .ప్రజాస్వామ్యం అపహాస్యం అయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలను ఇచ్చి. అధికారంలోకి వచ్చిన తర్వాత ఖజానా లేదని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని విమర్శించారు. అమలు కాని హామీలను ఇచ్చి అబ్బాస్ ఫాలో అయిందని కాంగ్రెస్ పార్టీని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గోశిక మోహన్ . గౌతమ్ . గోవర్ధన్. సూర్య. రమ. చంద్రన్న . లక్ష్మి. నారాయణ. అరవింద్ . తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉపసర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్

**కథలాపూర్, ఆగస్టు 10(ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా ఉపసర్పంచుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన ఉపసర్పంచ్ చెట్‌పల్లి ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్ సోమవారం ఆయనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉపసర్పంచుల ఐక్యతకు కృషి చేస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రసాద్ పేర్కొన్నారు. ప్రసాద్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ముత్యాల స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గనవేణి నందిని మల్లేష్, రాష్ట్ర కార్యదర్శి మెరుగు జంపన్న, మండలాధ్యక్షుడు అన్నారపు నర్సయ్య, వివిధ గ్రామాల ఉపసర్పంచులు పాల్గొన్నారు.



# ఆస్తి కోసం వేధింపులు.. మహిళ ఆత్మహత్య!



## - వ్యవసాయ బావిలో లభ్యమైన మృతదేహం.. భర్త, సోదరిపై కేసు

**మెట్‌పల్లి, ఆగస్టు 10, ప్రజా జ్యోతి:** ఆస్తి కోసం వేధింపులకు గురైన ఓ మహిళ మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మెట్‌పల్లి శివారులో వెలుగుచూసింది. వ్యవసాయ బావిలో ఆమె మృతదేహం లభ్యమైంది. ఘటనకు సంబంధించి భర్తతో పాటు సోదరిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. గాజులపేటకు చెందిన జక్కం రాజు (50)కు భార్య వీరమణి (40). ఆగస్టు 8న మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. అనంతరం వీరమణి ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయింది. చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో జక్కం రాజు పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఆగస్టు 10న పోలీసులు వీరమణి ఆచూకీ కోసం గాలిస్తుండగా మెట్‌పల్లి శివారులోని జక్కం రాజుకు చెందిన వ్యవసాయ బావిలో మృతదేహం కనిపించింది. అది వీరమణిదేనని గుర్తించారు. వీరమణి గతంలో భర్త, కుమారుడిని కోల్పోయి ఒంటరిగా ఉండేది. ఆమె బాగోగులు చూసుకుంటామని చెప్పి ఆమె సోదరి గంగమణి, ఆమె భర్త జక్కం రాజు కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం కిస్టాపూర్ నుంచి వీరమణిని మెట్‌పల్లికి తీసుకొచ్చినట్లు పోలీసులు తెలిపారు. అయితే కొంతకాలంగా ఆస్తి కోసం వీరమణిని గంగమణి, జక్కం రాజు వేధిస్తున్నారని ఆమె తమ్ముడు తోట బాలరాజు పోలీసులకు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో పేర్కొన్నారు. వారి వేధింపులు భరించలేకనే వీరమణి ఆత్మహత్య చేసుకున్నట్లు బాలరాజు ఆరోపించారు. బాలరాజు స్టేట్‌మెంట్ ఆధారంగా జక్కం రాజు, గంగమణిపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# వృద్ధురాలి మెడలో పుస్తెలతాడు ఎత్తుకెళ్లిన దొంగలు..

**దర్యాప్తు చేస్తున్న మంథని సీఐ బుద్దే. స్వామి ఎస్సై రవికుమార్..**



**ముత్తారం ఆగస్టు,10 (ప్రజా జ్యోతి)** మండలంలోని లక్కారం గ్రామంలో వృద్ధురాలి మెడలో నుంచి గుర్తుతెలియని వ్యక్తులు పుస్తెలతాడు చోరీ చేసిన ఘటన చోటుచేసుకుంది. లక్కారం గ్రామానికి చెందిన బర్ల లక్ష్మి (80) ఆరు బయట నిద్రిస్తున్న సమయంలో వృద్ధురాలు మెడలో నుండి దొంగలు పుస్తెలతాడు అపహరించిన సంఘటన స్టోర్ చేసుకుంది. మంతిని సిఐ బుద్దే. స్వామి ఎస్సై రవికుమార్ సంఘటన స్థలాన్ని వారు పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. వివరాల్లోకి వెళితే కుమారుడు బర్ల మొగిలి తన భార్యతో కలిసి ఇంట్లో నిద్రిస్తుండగా అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి బయట తలుపులకు బెడం వేసి నిద్రిస్తున్న లక్ష్మి మెడలో నుంచి సుమారు రెండు తులాల పుస్తెలతాడును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించి అక్కడి నుంచి పరారైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఘటనపై కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిసింది. పోలీసులు ఘటనపై వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించిన సునీల్ రావు



**కరీంనగర్ కార్పొరేషన్, ఆగస్టు 10(ప్రజాజ్యోతి ):-** భారతస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా అభియాన్ (ఇంటింటికీ మువ్వన్నెల జెండా) కార్యక్రమంలో భాగంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు సోమవారం తన నివాసంపై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సునీల్ రావు మాట్లాడుతూ.. దేశ ప్రజలందరిలో జాతీయ భావాన్ని, దేశభక్తిని మరింతగా పెంపొందించే అద్భుతమైన కార్యక్రమం హర్ ఘర్ తిరంగా అని అన్నారు.. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములై విధిగా తమ తమ ఇళ్లపై మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేసి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం ఈనెల 10న ప్రారంభమై 14 వరకు కొనసాగుతాయన్నారు.

## ఎల్లారెడ్డిపేట ఎస్సై రమేష్ గౌడ్ కలిసిన గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్




ఎల్లారెడ్డిపేట ఆగస్టు 10(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నూతనంగా వచ్చిన ఎస్సై ఇన్ రమేష్ గౌడ్ ను బాధ్యత స్వీకరించి నా అనంతరం అతనికి మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు అభినందన తెలియజేసిన గొల్లపెల్లి గ్రామ సర్పంచ్ కోట రమేష్ గౌడ్ , యూత్ సభ్యులు.

## ఈనెల 13 న. గురువారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

– ఎంపీడీవో. సురేందర్



కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 10 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని . మండల పరిషత్ సమావేశం మందిరంలో. ఈ నెల 13 గురువారం రోజున మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు. ఎంపీడీవో. ఆర్ . సురేందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి. సర్పంచులు అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

## జగిత్యాల కేంద్రీయ విద్యాలయంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ


జగిత్యాల టౌన్, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి): జగిత్యాల జిల్లా చలిగల్ కేంద్రీయ విద్యాలయంలో తాత్కాలిక ఒప్పంద ప్రాతిపదికన పలు ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి వాక్-ఇన్-ఇంటర్వ్యూలు నిర్వహించను న్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఈ ఎంపిక ప్రక్రియ జరుగుతుందని పాఠశాల వర్గాలు తెలిపాయి. బాలవాటిక ఉపాధ్యాయులు, ప్రాథమిక ఉపాధ్యాయుల పోస్టులకు ఈ నెల 24వ తేదీన ఇంటర్వ్యూలు జరుగుతాయి. అలాగే కంప్యూటర్ శిక్షకులు, ప్రత్యేక విద్యా నిపుణులు, సంగీత మరియు నృత్య శిక్షకుల పోస్టులకు ఈ నెల 25వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. అర్హత గల అభ్యర్థులు తమ అసలు ధృవీకరణ పత్రాలు, దరఖాస్తు ఫారమ్‌తో నిర్ణీత తేదీల్లో నేరుగా పాఠశాలలో హాజరుకావాల్సి ఉంటుంది. విద్యార్హతలు, దరఖాస్తు నమూనా వంటి పూర్తి వివరాల కొరకు అభ్యర్థులు నేరుగా విద్యాలయ కార్యాలయాన్ని లేదా కరీంనగర్ కేంద్రీయ విద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌ను సంప్రదించాలని ప్రధానోపాధ్యాయులు ఒక ప్రకటనలో కోరారు.

# ఉపసర్పంచ్ ల ఫోరం జిల్లా కార్యదర్శిగా జానా వెంకటేష్



కోరుట్ల రూరల్, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి) జిల్లా కార్యవర్గ విస్తరణలో భాగంగా సోమవారం రోజున ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తిక్, జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట గ్రామ ఉపసర్పంచ్ జానా వెంకటేష్ ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా పైన నమ్మకంతో ఇట్టి బాధ్యతను తనకు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సేవే లక్ష్యంగా ప్రజాసేవలో తాను ఎప్పుడు ముందుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గం, వివిధ గ్రామాల ఉపసర్పంచ్ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం కుంభకోణం: బీజేపీ నుండి కొండ లక్ష్మణ్ తక్షణ సస్పెన్షన్!



జగిత్యాల టౌన్, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి): జగిత్యాల జిల్లాలో అక్రమంగా బియ్యం నిల్వలు నిర్వహించడం, సీఎంఆర్ బకాయిలు మరియు ప్రభుత్వానికి చెల్లించాల్సిన నగదును చెల్లించకుండా ప్రజలను, ప్రభుత్వాన్ని మోసం చేశారనే ఆరోపణల నేపథ్యంలో బీజేపీ నాయకుడు కొండ లక్ష్మణ్‌ను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి తక్షణమే సస్పెండ్ చేశారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు సూచనల మేరకు ఈ క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు అధికారిక లేఖలో ప్రకటించారు. అవినీతి, ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమైన చర్యలను పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించదని, క్రమశిక్షణ మరియు పారదర్శకతకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవడంలో వెనకాడబోమని స్పష్టం చేశారు. అలాగే, కొండ లక్ష్మణ్ వ్యక్తిగత వ్యాపార కార్యకలాపాలతో భారతీయ జనతా పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, వారి వ్యక్తిగత వ్యవహారాలకు పార్టీ ఎటువంటి బాధ్యత వహించదని లేఖ ద్వారా స్పష్టతనిచ్చారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎలుక కమలాకర్





మల్లాపూర్, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి) ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎలుక కమలాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మగ్గిడి వెంకట నరసయ్య నియామక ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం మెట్పల్లి పట్టణంలో ఎలుక కమలాకర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మగ్గిడి వెంకట నరసయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తూనే, యువజన సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన జిల్లా ఉపాధ్యక్షుడు ఎలుక కమలాకర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జాతీయ ఉపాధ్యక్షుడు మగ్గిడి వెంకట నరసయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాల్క మోహన్, రాష్ట్ర కార్యదర్శి నేరెళ్ల శ్రీధర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెంటపర్తి అశోక్, మెట్పల్లి డివిజన్ కమిటీ నాయకులు తుక్కరామ్, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు శోభన్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను ముం దుకు తీసుకె ళ్లేందుకు, యువత సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే వరుణ యాగాలు: బీఆర్ఎస్ నేత జీవన్ రెడ్డి



జగిత్యాల టౌన్, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను, ప్రజా వ్యతిరేక విధానాలను కప్పిపుచ్చుకోవడానికే వరుణ యాగాలు చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విమర్శించారు. జగిత్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్ నినో హెచ్చరికలపై ముందే స్పందించి సాగునీటి నిర్వహణ చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైందని, ఇప్పుడు ప్రజల దృష్టి మళ్లించడానికే ఈ యాగాలు చేస్తోందని మండిపడ్డారు. శ్రీశైలం ప్రాజెక్టు నిండినందున విద్యుత్ ఉత్పత్తి చేస్తూ ఆ నీటిని నాగార్జున సాగర్‌కు మళ్లించాలని ఆయన సూచించారు. కన్నెపల్లి, అన్నారం, సుందిళ్ల వద్ద పెండింగ్ పనులు పూర్తి చేస్తే శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు రివర్స్ పంపింగ్ ద్వారా సులభంగా నీరందించవచ్చని స్పష్టం చేశారు. కృష్ణా బోర్డు సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణ హక్కులపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా, సీఎం రేవంత్ రెడ్డి నోరు మెదపకపోవడం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టడమేనని ఆరోపించారు. కాంగ్రెస్ తన ఎన్నికల హామీ అయిన 'ఉచిత ఫసల్ బీమా యోజన'ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.